ప్రజాశక్తి

బుధవారం 24 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





గిద్దలూరులో తెరపైకి 'చేగిరెడ్డి'

- ఎంపీ అభ్యర్థిపైనా కొనసాగుతున్న తర్జనభర్జన
- ఐదో జాబితా కోసం నేతల ఎదురుచూపులు



చేగిరెడ్డి లింగారెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి అభ్యర్థుల ఎంపిక వ్యవహారం తుదిదశకు చేరినా పూర్తిస్థాయిలో కొలిక్కి రాలేదు. ఇప్పుడు గిద్దలూరు అభ్యర్థి ఎంపికే మిగిలింది. దీనిపైనే ఇంకా కసరత్తు కొనసాగుతోంది. హైదరాబాద్‌లో గిద్దలూరు నియోజకవర్గ నేతలు మాజీ మంత్రి బాలినేనిని కలిశారు. ఆశావహులందరూ ఆయనతో భేటీ అయ్యారు. వీరిలో గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన చేగిరెడ్డి లింగారెడ్డి పేరు పరిశీలనలోకి వచ్చింది. 2004లో కంభం నుంచి, 2009లో గిద్దలూరు నుంచి తెలుగు దేశం నుంచి పోటీ చేశారు. రెండు సార్లూ ఓడి పోయారు. తర్వాత ఆయన జిల్లా రాజకీయా లకు దూరంగానే ఉన్నారు. తాజాగా గిద్ద లూరు అభ్యర్థుల ఎంపిక వ్యవహారం ముం దుకు వచ్చాక ఆయన కూడా బాలినేనిని కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. సీనియర్ నేత కావడంతో ఆయనకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో బాలినేని ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈయన పేరు పరిశీలనలో ముం దుంది. ఆర్థికంగానూ ఆయన సరితూగుతా రనే అంచనాల్లో ఉన్నారు. అధిష్టానం పెద్దలు ఈయన అభ్యర్థిపై అన్ని కోణాల్లో పరిశీలన చేసి ఖరారు చేయాల్సి ఉంది. ఇక సిట్టింగు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అనుచరులు కూడా కొందరు బాలినేనిని కలిసి ఆయనకు టిక్కెట్టు ఇవ్వాలని కోరారు. మరికొందరు నేతలు కూడా టిక్కెట్టు కోసం బాలినేని వద్ద మొరపెట్టుకున్నారు. అం దరి ఆర్థిక పరిస్థితులను పరి గణలోకి తీసుకుంటే చేగిరెడ్డి లింగారెడ్డి పేరు ముందుంది. పార్లమెంటు అభ్యర్థి వ్యవహారం ఎటూ తేల్లేదు. ముగ్గురు నేతల పేర్లు ఇప్పుడు చర్చలోకి వచ్చాయి. చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి పేర్లు అధిష్టానం పరిశీలనలో ఉన్నాయి. వీరు ముగ్గురిలో అధిష్టానం ఎవరిని ఖరారు చేస్తుందనేదీ చూడాలి. మార్కాపురం నుంచి సిట్టింగు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా జాబితాలో రావాల్సి ఉంది. ఐదో జాబితా కోసం నేతలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

'వెలిగొండ' రెండో టన్నెల్ ఎట్టకేలకు పూర్తి

- ఇది వరకే పూర్తయిన మొదటి టన్నెల్
- వచ్చే సీజన్లో నీటిని విడుదల చేస్తాం
- జలవనరుల శాఖ ఈఈ పి.పురార్ధనరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం, పెద్దదోర్నాల

'పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్' రెండో టన్నెల్ ఎట్టకేలకు పూర్తయింది. ఈ పనులను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) చేపట్టింది. ప్రాజెక్టులో భాగమైన రెండు సొరంగ మార్గాల నిర్మాణం చిన్నచిన్న పనులు మినహా మంగళవారం నాటికి పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.



పూర్తయిన వెలిగొండ రెండో టన్నెల్ వద్ద అధికారులు, సిబ్బంది

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం లోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్ట్ ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను రాష్ట్ర జల వనరుల శాఖ చేపట్టింది. మొదటి టన్నెల్ ఏడు డయా మీటర్ల వ్యాసార్ధంతో, రెండో టన్నెల్ 9.2 డయా మీటర్ల వ్యాసార్ధంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ పొడవు 18.82 కిలోమీటర్లు. మొదటి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టిఎంసి నీటిని తరలించేలా సొరంగాలను డిజైన్ చేశారు.

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రెండు టన్నెల్స్ పనులను ఎంఇఐఎల్ చేపట్టింది. మొదటి టన్నెల్ పనులు చేపట్టిన 13 నెలల కాలంలో మిగిలిన 3.6 కిలోమీటర్ల తవ్వకాన్ని ఎంఇఐఎల్ పూర్తి చేసి బ్రేక్‌త్రూ సాధించింది. ఆ తరువాత రెండో టన్నెల్ పనులు ప్రారంభించి మంగళవారం నాటికి బ్రేక్ త్రూ సాధించింది. ఈ టన్నెల్స్ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభమైతే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంతో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. ప్రకాశం జిల్లాలో 3.5 లక్షల ఎకరాలు, నెల్లూరులో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లభించనుంది. మూడు జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 15 లక్షల జనాభాకు తాగునీరు అందనుంది.

వెలిగొండ టన్నెల్‌లో ఆసియాలోనే అతిపెద్ద కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగించారు. ఇది 39 మీటర్ల పొడవు ఉంటుంది. టన్నెల్ తవ్వకం సమయంలో వచ్చే రాళ్లు, మట్టిని ఇది బయటకు తీసుకొస్తుంది. ఈ టన్నెల్స్‌లో ఆడి టింగ్ లేకుండా పనులు పూర్తి ▶ 2లో

విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

- డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకారం
- 2, 3 రోజుల్లో జీవోల విడుదల
- ఒంగోలులో విజయోత్సవ అభినందన సభ



ఒంగోలులో అభినందన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీ వర్కర్లు 42 రోజుల సుదీర్ఘ పోరాటం తరువాత విధులలో చేరారు. జిల్లా లోని అంగన్‌వాడీ కేంద్రాలు, మినీ అంగన్‌వాడీ కేంద్రాలలో సుమారు 5,800 మంది అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐసిడిఎస్ కార్యాలయం, ఒంగోలు కలెక్టరేట్, మండల కేం ద్రాలలో 42 రోజుల పాటు పోరాటాన్ని కొన సాగించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి ప్రభుత్వం ఎస్మా వంటి చట్టాలను ప్రయో గించినా వెరవక ఆందోళనను కొనసాగించారు. చలో విజయవాడ వెళుతున్న జిల్లాకు చెందిన అంగన్‌వాడీలను 18 పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించి కేసులు నమోదు చేశారు. అంగన్ వాడీల సమ్మెకు దిగొచ్చిన ప్రభుత్వం డిమాండ్ల ను పరిష్కరిస్తామని, అంగన్‌వాడీలపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని, సమ్మె కాలానికి వేతనం ఇస్తామని, హామీలపై 2, 3 రోజులలో జీవోలు ఇస్తామని చెప్పటంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీలు సమ్మెను విరమించారు. మంగళవారం ఉదయం జిల్లాలోని ఆయా ప్రాజెక్ట్‌ల పరిధిలో అంగన్‌వాడీలు విధులలో చేరారు. దీంతో 42 రోజుల సుదీర్ఘ పోరా టానికి తెరపడింది.

ఒంగోలులో అభినందన సభ

అంగన్వాడీ వర్కర్స్ సుదీర్ఘ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావటంతో అంగన్‌వాడీలు సమ్మె విరమించి ఒంగోలు కలెక్టరేట్ వద్ద అభినందన సభతో ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద అంగనవాడీ 42 రోజుల సమ్మె పోరాట ఒంగోలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ అభినందన సభ, ర్యాలీకి యూని యన్ నాయకులు కె.హేమీమా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐ టిసియు జిల్లా సీనియర్ నాయకులు ఎస్ డి సర్దార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎం. సాయినాథ్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఉంగరా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి కల్పన, కోశాధికారి కెవి సుబ్బమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐ టియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, నగర ఉపాధ్యక్షులు జి.రమేష్, ఎస్ డి హుస్సేన్, ఒంగోలు ప్రాజెక్టు లీడర్స్ పి ప్రశాంత్, కుమారి, కె హేమీమా, సిహెచ్.జ్యోతి, సంధ్యారాణి, రాజేశ్వరి, కె.శ్రీదేవి పాల్గొన్నారు.



బాలినేనికి స్వాగతం పలుకుతున్న మంత్రులు సురేష్, నాగార్జున, దర్శి ఇన్‌ఛార్జి బూచేపల్లి

'బాలినేని'కి ఘన స్వాగతం

ఒంగోలులో వైసిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ పేజీ ▲

'ఆసరా' చెక్కు అందజేత



బాపట్ల కలెక్టరేట్, స్పందన హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో జిల్లాలోని 30,609 సంఘాలకు రూ.263.17 కోట్ల చెక్కును అందజేస్తున్న సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, ఎమ్మెల్సీ పోతుల సునీత..

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

'వెలిగొండ' రెండో టన్నెల్ ఎట్టకేలకు పూర్తి..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఏదైనా టన్నెల్ నిర్మించే సమయంలో ఆడిటింగ్ చేస్తారు. ఆడిటింగ్ అంటే టన్నెల్ ఉపరితల భాగం నుంచి ఒక రంధ్రం చేసి దాని ద్వారా ఏవైనా అత్యవసర సమయాల్లో యంత్ర సామాగ్రి, వస్తువులు, కార్మికులను తరలించేందుకు ఉపయోగించే మార్గం. ఈ అవకాశం లేకపోవడంతో ఎంఇఐఎల్ సంస్థ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పనులు చేపట్టిన తరువాత అనేక అవాంతరాలు ఎదుర్కొంది. ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనప సామగ్రి, యంత్రాలను కర్నూల్ జిల్లా సంగమేశ్వరం నుంచి కొల్లం వాగు వరకు తరలించారు. అక్కడి నుంచి వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి తరలించింది. ప్రాజెక్ట్‌లో పనిచేసే సిబ్బందిని శ్రీశైలం డ్యామ్ నుంచి స్పీడ్ బోట్స్ ద్వారా తరలించడం జరుగుతుండేది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం నుంచి కార్మికులు, సిబ్బందిని తీసుకురావాలంటే కనీసం రెండు గంటల సమయం పడుతుంది. టన్నెల్ లోపల పనిచేసే కార్మికులు 60 డిగ్రీల సెంటీగ్రేడ్ అంత వేడిని భరించాల్సి వచ్చేది. పనిచేసే కార్మికులు, సిబ్బందికి అవసరమైన మంచి నీటిని కూడా మరబోట్ల ద్వారా తరలించాల్సిన క్లిష్టమైన పరిస్థితి నెలకొన్నా... వాటన్నింటినీ అధిగమించి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశామని మేఘా కంపెనీ (వెలిగొండ ప్రాజెక్టు) మేనేజర్ పి.రాంబాబు తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ పనులు జరిగే ప్రాంతం అభయారణ్యంలో ఉంది. ఇక్కడ వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ప్రతిరోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోగానే పనులు చేపట్టాలి. ఆ తరువాత ఎలాంటి వాహన, యంత్ర కదలికలు ఉండకూడదు. ఈ ప్రాజెక్ట్ అంతా నీలం సంజీవరెడ్డి పులుల అభయారణ్యం పరిధిలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఆ నిబంధలు పాటిస్తూనే ఎంఇఐఎల్ పనులు పూర్తి చేసింది. అదే సమయంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి వల్ల పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలను ప్రభుత్వ సహకారంతో తీసుకుంది. ప్రతి సంవత్సరం వచ్చే భారీ వర్షాలు, వరదల ప్రభావం కూడా పనులపై పడకుండా ఎంఇఐఎల్ చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.పురార్ధనరెడ్డి వెలుగొండ టన్నెల్ బ్రేక్‌త్రూ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతరమైన వెలుగొండ ప్రాజెక్ట్ పనులను ఇష్టంతో చేసి పూర్తి చేశామని అన్నారు. పులుల అభయారణ్యంలో ఈ ప్రాజెక్ట్ ఉన్నా అన్ని నిబంధనలు పాటించి పనులు పూర్తి చేశామని, వచ్చే సీజన్లో నీటిని ఈ టన్నెల్స్ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు.

ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-చీరాల



ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చీరాల హరిప్రసాద్ నగర్‌లో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. హరిప్రసాద్ నగర్‌కు చెందిన నాగలక్ష్మి(15) ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఫ్యాన్‌కు ఉరి వేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. గమనించిన బంధువులు చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే బాలిక మృతి చెందింది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్యశాలకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు.

బాపట్ల సెబ్ సిఐగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-బాపట్ల



ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సెబ్ సిఐ వెంకటేశ్వరరావు

బాపట్ల సెబ్ స్టేషన్ సిఐగా వి వేంకటేశ్వర రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (అడ్మిన్)ను సెబ్ సిఐ వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు: న్యాయమూర్తి

ప్రజాశక్తి-చీరాల

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని చీరాల కోర్టు సివిల్ జడ్జి ఎం సుధ అన్నారు. సోమవారం రమేష్ డయాగ్నస్టిక్స్ వారి ఆధ్వర్యంలో చీరాల కోర్టులో ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఆమె ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం రమేష్ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం సుధ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇటువంటి క్యాంపులు నిర్వహించి మంచి ఆరోగ్యంగా ఉండటానికి లాయర్లు పని ఒత్తిడిలో పడి వారి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి రమేష్‌బాబు మాట్లాడుతూ ఇటువంటి క్యాంపు ఉచితంగా నిర్వహించినందుకు రమేష్ డయాగ్నస్టిక్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు రమేష్ ల్యాబ్ వారిని ఆమె అభినందించారు. ఇప్పటివరకు తమకు సహాయ సహకారాలు అందించిన రమేష్ ల్యాబ్ నుంచి రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న న్యాయమూర్తి ఎం సుధ

క్యాంపులో 100 మందికి పైగా షుగర్, కొలెస్ట్రాల్ లెవెల్, గుండెకి సంబంధించి ఈసీజీ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పలువురు పాల్గొన్నారు.

అధికారులు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి: స్పెషల్ ఆఫీసర్

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని గ్రామాల్లో అభివృద్ధికి మండల అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని, అప్పుడే గ్రామ స్వరాజ్యం, గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని మండల ప్రత్యేక అధికారి ఎ బాలసుబ్రమణ్యం అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొనివచ్చారు. కొన్ని గ్రామాల్లో జగనన్న లేఅవుట్లు, సచివాలయాలు, ఆర్‌బికేల్లో విద్యుత్తు సౌకర్యం లేదని, కొన్నిచోట్ల కట్టడాలు పూర్తయినా కనీస వసతులు లేకుండా ఎలా నివాసం ఉంటారని, కార్యకలాపాలు నిర్వహిస్తారని ప్రశ్నించారు. నక్కబొక్కలపాడు వాటర్ ట్యాంక్ వద్ద పైపులైను పగిలిపోయి తాగునీరు వృథాగా పోతోందని, వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతల అంజలి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకటసుబ్బారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే శ్రీను వలి, స్పెషల్ ఆఫీసర్ ఎ బాలసుబ్రమణ్యం, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, తహశీల్దారు రవిబాబు, మండల అధికారులు, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని కోటపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన 35 వేల రూపాయల విలువచేసే 15



ట్యాబ్‌లను చూపుతున్న విద్యార్థులు

ట్యాబులు, 15 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుబాబు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ నారాయణమ్మ, ఎంపీటీసీ సామ్రాజ్యం, మాజీ సర్పంచ్ ఎర్రం గోపాల్‌రెడ్డి, ఇతర గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోరాటాన్ని నమ్మిన వ్యక్తి నేతాజీ

ప్రజాశక్తి-అద్దంకి: భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయన జయంతిని జరుపుకోవడం మన అదృష్టమని వైసిపి నాయకులు కోట శ్రీనివాసకుమార్, నరసింహారెడ్డి అన్నారు. ఆనాడు గాంధీజీ తదితర నాయకులందరూ అహింసావాదంతోనే పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం పోరాటం తప్పదని నమ్మిన వ్యక్తి అని పేర్కొన్నారు. బోస్ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పురపాలక సంఘం వైస్ చైర్మన్ పద్మేష్, చిన్ని శ్రీమన్నారాయణ, సుబ్బారాయుడు, కోటేశ్వరరావు, సురేష పాల్గొన్నారు.

చీరాల రైల్వే స్టేషన్‌లో నగదు స్వాధీనం

ప్రజాశక్తి-చీరాల

హైదరాబాదు నుంచి కొట్టాయం వెళ్లే శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో సోమవారం రాత్రి చీరాల రైల్వే స్టేషన్‌లో దిగిన హమీద్ అనే ప్రయాణికుడి వద్ద నుంచి రూ.10.71 లక్షల నగదును స్వాధీనపరుచుకున్నామని రైల్వే ఎస్ఐ కొండయ్య అన్నారు. ఈ విషయంపై ఆయన మంగళవారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. రైల్వే పోలీసుల తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించి హమీద్ ఎటువంటి లెక్కలు, బిల్లులు, రసీదులు చూపలేకపోయినందున ఆ మొత్తాన్ని ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తామని అన్నారు. కేసు దర్యాప్తులో ఉందని ఆయన తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

ఆసరా పథకం ద్వారా నిధుల జమ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేసి నిధులు జమ చేయడం అభినందనీయమని ఎంపీపీ డివి లలిత కుమారి పేర్కొన్నారు. మండలంలోని పెద్ద పులివర్రు గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆసరా పథకం కింద మంగళవారం నాలుగో విడత నిధులు జమ చేయడం పట్ల మహిళల్లో భరోసా కలిగిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు ఉన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- శింగరాయకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి రోడ్డులో నున్న నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ, నాయకులు వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య, కూనపురెడ్డి సుబ్బారావు, షేక్. సనావుల్లా, మందలపు గాంధీచౌదరి, ఇమ్మడిశెట్టి రామారావు, చిగురుపాటి శేషగిరి, సుదర్శి ప్రసాద్‌రావు, శీలం చంటి, కళ్లగుంట నరసింహ, పసుపులేటి శేషు, పులి ప్రసాదు, జనసేన పార్టీ నాయకులు, అరసుమల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పందీటి రజినీబాబు, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్టి భాస్కర్, పయ్యావుల భాస్కర్ షేక్ వలి, షేక్ మస్తాన్‌వలి, షేక్ జిలాని, ఇస్మాయిల్, తోటా మహేష్ నాయుడు, చిట్టేల వెంగళరెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, శేషాద్రి, నాగేంద్రబాబు, సుబ్బరత్నం, చంటి, ఇస్మాయిల్, బాషా, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొండపి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోనున్న ఎన్‌టిఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, నాయకులు వసంతరావు, రావిపాటి సీతమ్మ, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు, కాలేషా, దామా మురళి, నన్నూరు సుబ్బరామయ్య, బూదవాటి సోమయ్య, తానికొండ వెంకటేశ్వర్లు, కల్లూరి మల్లికార్జునరావు, ముక్కు ప్రసాదు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.


శింగరాయకొండలో కేక్ తినిపించుకుంటున్న ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

పొదిలి : పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పామూరు : స్థానిక టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యాలయం లో కేక్ కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు, ఎంపిటిసి బొల్లా నరసింహారావు, నాయకులు రహంతుల్లా, మౌలాలి, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్.పురం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు పి.రవికుమార్, జి.వెంకటరామరాజు, పోకల మాలాద్రి, పి.నారాయణరావు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి చిన్నమాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : స్థానిక పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మద్దిరాల మమత, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, మక్కెన కోటేశ్వరరావు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు : స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అనుమాలు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు తాని కొండ మహేంద్ర, యువ నాయకులు కష్ణారావు, మల్లికార్జున, పాల్గొన్నారు.

కురిచేడు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి నిర్వహించారు. సినిమా హాలు వద్ద ఓ గ్రూపు, ప్రజా వైద్యశాల మరో గ్రూపు వారు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షుడు పిడతల నెమలయ్య, మాజీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, డాక్టర్ షేక్ సునీల్, మర్రి సుబ్బారావు, మేరువ పెద్దిరెడ్డి, గంగదొనకొండ సాయి, దోరేపల్లి రామయ్య, బొనిగల అంకయ్య, గణపర్తి పాపారావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు మొఘల్ మస్తాన్‌వలి, గురునాథం, దాదాసాహెబ్ పాల్గొన్నారు.

కనిగిరి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ ట్రస్ట్ మరియు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు, టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


కనిగిరిలో రక్తదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర


పొదిలిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కందుల

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి -కనిగిరి

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా జీవించవచ్చుని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా నిరోధించేందుకు ఇంటింటికి వెళ్లి డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. 20వ వార్డులో సచివాలయ పరిధిలో ఆరోగ్య సిబ్బంది మంగళవారం చేపట్టిన డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ డ్రైడే కార్యక్రమంలో భాగంగా కూలర్లు, తొట్లు, పాత టైర్లలో మురుకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అరునోధర్, ఆశా వర్కర్లు మున్సిపల్ కార్మికులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


నీటి తొట్టిని శుభ్రం చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

సంప్రదాయాలను గుర్తుంచుకోవాలి

ప్రజాశక్తి - రాచర్ల

మండల పరిధిలోని అనుములవీడు గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ధర్మకర్తలు, మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారువేట కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంస్కతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. తొలుత పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనుమలవీడు గ్రామస్తులు, పిడతల అభిమానులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి


గాయపడిన మహిళ

టిప్పర్‌ను ఢీకొన్న కారు..

- ఓ మహిళ మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిప్పర్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతిచెందింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శింగరాయకొండలో జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. నల్గొండకు చెందిన శేషావతి(51), వెంకటమ్మ అనే వారు తిరుపతిలోని బంధువుల ఇంటికి కారులతో వెళ్తున్నారు. కారు ఘటనా స్థలం వద్ద వచ్చే సరికి చీమకుర్తి నుంచి రామాయట్నం పోర్టుకు గ్రానైట్ రాళ్లతో వెళ్తున్న టిప్పర్‌ను ఢీకొంది. దీంతో కారు డ్రైవర్ మాధవ, శేషావతి, వెంకటమ్మకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శేషావతి మృతి చెందింది. వెంకటమ్మ మెరుగైన చికిత్స కోసం సంఘమిత్రకు వైద్యశాలకు తరలించారు. స్థానిక టి. శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బావిలో తేలాడుతున్న మృతదేహం

ప్రమాదవశాత్తు బావిలో పడి సొసైటీ మాజీ అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ప్రమాదవశాత్తు బావిలో జారిపడిన ఘటనలో నాగులుప్పలపాడు మండలం ఓబన్నపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు(65) మంగళవారం మృతిచెందాడు. అందిన వివరాల ప్రకారం.. ప్రతిరోజూ లాగే చదలవాడ సమీపంలోని చెరువు కట్టపై వాకింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మతి చెందాడు. ఆయన మతి పట్లపలువురు సర్పంచులు ఎంపిటిసిలు సంతాపం తెలిపారు. ఎస్ఐ హరిబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని బాలిలోనుంచి వెలికి తీయించాడు. పోస్టు మార్టం నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

రైతు భరోసా కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి-పెద్దారవీడు

వ్యవసాయ అధికారి డైరీ కార్యక్రమంలో భాగంగా తంగిరాలపల్లి, కంభంపాడు రైతు భరోసా కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్ చేపట్టిన ఈ క్రాప్‌లో నమోదు చేసిన పేర్లు సూపర్ చెకింగ్ కోసం ఎఒ లాగిన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ఎఒ, వ్యవసాయ సహాయకుడు, రెవెన్యూ సిబ్బందితో కలిసి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కె.బుజ్జిబాయి, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.లోకేష్



ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన మోహనరావు దంపతులకు గుర్తింపు కార్డులు ఇస్తున్న డిపిఒ జివి నారాయణరెడ్డి

ఉత్తమ పారిశుధ్య కార్మికుల ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

జనవరి 26 జాతీయ గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొనేందుకు జిల్లా స్థాయిలో ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన తాటిపర్తి మోహనరావు దంపతులను, సంతనూతలపాడు పారిశుధ్య సిబ్బందిని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లటానికి అయ్యే రవాణా ఖర్చులు, వసతి ఏర్పాట్లు అన్నీ జిల్లా పంచాయతీ అధికారి వారు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన తాటిపర్తి మోహనరావు దంపతులను గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, గ్రామకార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్, ఈఒఆర్డి జీ రామకృష్ణ, ఎంపిడిఒ కే రాఘవేంద్ర, ఎంపీపీ బి విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అభినందించారు.



పీడీకి సమ్మె నోటీసు అందిస్తున్న డిఆర్‌డిఎ ఉద్యోగులు

డిఆర్‌డిఎ ఉద్యోగుల సమ్మె బాట

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లా డిఆర్‌డిఎ జేఏసి ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి దిగుతున్నట్లు జిల్లా జేఏసీ చైర్మన్ తాళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సమ్మె నోటీసును డిఆర్‌డిఎ పిడి సిహెచ్ కృష్ణకు ఆ ఉద్యోగులతో కలిసి అందజేశారు. డిఆర్‌డిఎలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగులకు పే స్కేల్ క్రమబద్ధీకరణ, కారుణ్య నియామకాలు, హెచ్‌ఆర్‌ఎ పెంపు పదోన్నతులు ఇంక్రిమెంట్ ఎంఎస్‌సిసిలకు హెచ్‌ఆర్ పాలసీ డిఏ పెంపుదల ఉద్యోగపరమైన ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిఎస్‌ఓ విలియమ్స్

రేషన్ నూరు శాతం పంపిణీ చేయాలి

డిఎస్ఒ విలియమ్స్

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రతి కార్డుదారునికి రేషన్ అందేలా, నూరు శాతం పంపిణీ జరిగేలా ఎండియూలు కృషి చేయాలని బాపట్ల జిల్లా డిఎస్ఓ విలియమ్స్ ఆదేశించారు. మంగళవారం చెరుకుపల్లి మండల పరిధిలోని రేషన్ డీలర్లు, ఎండియులతో జరిగిన సమీక్ష సమావేశంలో డిఎస్ఓ పాల్గొని సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 90 శాతం వరకు పంపిణీ జరుగుతోందని, అయితే ప్రతి కార్డుదారునికి రేషన్ పంపిణీ జరిగేలా చూసి 100 శాతం పూర్తి చేయాలని ఆయన కోరారు. ఎండీయూలు, రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. సమావేశంలో సిఎస్డిటీలు ఓంకార్, గీతాకృష్ణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరు చారిత్రాత్మకం: సిఐటియు

ప్రజాశక్తి-అద్దంకి

అంగన్వాడీ కార్యకర్తల 42 రోజుల సమ్మె ఫలితంగా పలు డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దిగివచ్చిందని, ఫలితంగా నిరవధిక సమ్మె నిలుపుదల చేస్తున్నామని, కార్యకర్తలు విధులకు హాజరుకావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య అన్నారు. మంగళవారం ఆయన అద్దంకి తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్రంలో సుదీర్ఘ పోరాటం అంగనవాడీలదేనని, రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ కార్మిక సమ్మెలు ఇంతవరకు ఇలా జరగలేదని అన్నారు. ఈ నిరవధిక సమ్మె చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కార్యకర్తలు అనేక బెదిరింపులు, వేధింపులను తట్టుకొని పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారని, వారి పోరాట పటిమ అభినందనీయమని అన్నారు. విజయవాడలో ఆందోళనలు పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో ప్రభుత్వం గమనించి అంగన్వాడీ నాయకత్వాలను పిలిపించి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్న సందర్భంగా కార్యకర్తలు నేటి నుంచి విధులకు హాజరవుతారని అన్నారు. కీలకమైన జీతాల పెంపు విషయం గురించి జూలై మాసంలో ప్రభుత్వం ప్రకటన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, జి శారద, మనోలత, మంద జోసఫ్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: అంగన్వాడీల సమ్మె చర్చలు సఫలం కావడంతో రేపు కార్మిక సంఘాలు తలపెట్టిన రాష్ట్రబంద్‌ను విరమించుకుంటున్నట్లు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ తెలిపారు. గత 42 రోజుల నుంచి ఆంధ్ర రాష్ట్రంలో మహిళలుగా ఉన్న అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ ఉమ్మడిగా పోరాటం నడిపారు. దానిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో 24వ తేదీ బుధవారం రాష్ట్ర బంద్ నిర్వహించాలని కార్మిక సంఘాలు ప్రకటించాయని, కానీ నిన్న రాత్రి జరిగిన చర్చల్లో భాగంగా అంగన్వాడీ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారాలు చూపిన నేపథ్యంలో కార్మిక సంఘాలుగా రాష్ట్ర బంద్ విరమించుకుంటున్నామని తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు సంపూర్ణమైన మద్దతు ఇవ్వడంతో చారిత్రాత్మకమైన సమ్మెను రాష్ట్రంలో నిర్వహించగలిగారన్నారు. ఐక్యంగా ఉండటం ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలమని అంగన్వాడీలు చాటిచెప్పారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను కనీసం విని భవిష్యత్తులో కార్మికవర్గ సమస్యలు పరిష్కారం కోసం పూనుకోవాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలో సమస్యల పట్ల సానుకులంగా స్పందించడం వల్ల మహిళలుగా ఉన్న లక్షమంది ఆందోళన విరమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రేపల్లె పట్టణ కమిటీ సభ్యులు కేవీ లక్ష్మణరావు, కె ఆశీర్వాదం పాల్గొన్నారు.





అంగన్వాడీలతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, రేపల్లెలో మాట్లాడుతున్న మణిలాల్ తదితరులు

కొల్లూరు: కొల్లూరు మండల పరిధిలోని తోకలవానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తురకపాలెం తోకలవానిపాలెం గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్స్‌లో విధుల్లో చేరిన అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌ను తోకలవారిపాలెం గ్రామ సర్పంచ్ టి కృష్ణమోహన్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ 42 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు వారి సమస్యలపై సుదీర్ఘ పోరాటం నిర్వహించి ప్రజలు, కార్మిక సంఘాలు, వామపక్షాల పార్టీల మద్దతుతో విజయం సాధించారని ఆయన అన్నారు. అంగన్వాడీల పోరాటం స్ఫూర్తితో రైతులు, కార్మిక కూలీల సమస్యలపై ప్రజలంతా కలిసి కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పోషక ఆహారం అందిస్తూ గర్భిణులు బాలింతలకు సేవలు చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిన వారు ఎవరూ నిలబడలేదని, గతంలో ప్రభుత్వాలు కూడా కూలిపోయాయని ఆయన అన్నారు. అంగన్వాడీలకు నోటీసులిచ్చినా, ఎస్మా ప్రయోగం చేసినా భయపడకుండా వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిలబడి ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడిన అంగన్వాడీలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, శారద, హెల్పర్లు బుజ్జి, మాధవిలను ఆయన సన్మానించారు.

సంతమాగులూరు: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అంగన్వాడీల ఐక్యతతోనే తమ సమస్యలు సాధించారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య తెలిపారు. మంగళవారం సంతమాగులూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు, సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలోని అంగన్వాడీలు విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంగయ్య మాట్లాడుతూ 42 రోజులుగా అంగన్వాడీలు చేసిన పోరాటాలతో ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. సమ్మె కాలంలో అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఎండగట్టారు. అనంతరం అంగన్వాడీలు స్వీట్లు పంచుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక డివిజన్ ఇన్‌ఛార్జి బి విజయ్ కుమార్, ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు నాగమణి, మస్తాన్‌బి, శ్రీదేవి, ఎస్తేరురాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లులో అంగన్‌వాడీ కార్యకర్తల అభినందన సభ సందర్భంగా సంబరాలు చేస్తుకున్నారు. గత 42 రోజుల నుంచి సుదీర్ఘమైన పోరాటం ఆంధ్ర రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ జీతాల కోసం పోరాటం చేశారన్నారు. ఎట్టకేలకు రాత్రి తొమ్మిదిన్నర గంటలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించిందన్నారు. అర్ధరాత్రి జరిగిన చర్చల ఫలితంగా అంగన్‌వాడీ డిమాండ్స్ పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. కీలకమైన అంశం జీతాలను జూన్, జూలై నెలలో పెంచుతామని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో అంగన్వాడీలు సంబరాలు చేసుకొని విధులుకు హాజరయ్యారన్నారు. 42 రోజులు పోరాటంలో ప్రజా సంఘాలు, వామపక్షాలు, ఇతర పార్టీలు, సిఐటియు నాయకులకు అంగన్వాడీ కార్యకర్తలు విప్లవ అభినందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, అనురాధ, రత్నకుమారి, పద్మావతి, పద్మరాగం, ఎస్తేరు రాణి, సంధ్య, సుజాత కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల: ఐక్యంగా పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అనేక నిర్బంధాలను ప్రయోగించినా అన్నిటినీ ఎదుర్కొని 42 రోజులపాటు పోరాటం చేసి విజయం సాధించటం కార్మిక వర్గా నికి ఉత్తేజం నింపిందన్నారు. భవిష్యత్తులో ఇతర కార్మిక వర్గం అంగన్వాడీల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. 22న చలో విజయవాడ సందర్భంగా పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొని వీరోచితంగా పోరాడిన అంగన్వాడీలు అభినందనీయులన్నారు. ప్రభుత్వం నిర్బంధాలను ఉపయోగించి ఉద్యమాలను అణచివేయాలనుకోవటం అవివేకమని అన్నారు. ఉద్యమాలను అణిచివేసిన ఏ ప్రభుత్వమూ మనజాలలేదన్నారు. కార్మికవర్గ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





సంతమాగులూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీల విజయోత్సవ సభ, ఇంకొల్లులో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీలు

బస్సు యాత్ర విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గంలో సోమవారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులుకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని వైసిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. బస్సు యాత్రకు పిలవగానే అభిమానంతో హాజరైన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు, పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణకు, ఎంపి నందిగం సురేష్‌కు, ఎమ్మెల్సీ పోతుల సునీతకు, రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్‌కు, వైసీపీ నాయకులు అమృతపాణికి, ఇతర నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ తాను రోడ్డు ప్రమాదంలో గాయపడి మరలా నియోజకవర్గంలోకి వచ్చిన వెంటనే సామాజిక సాధికార బస్సు యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రెండు రోజుల ముందుగా నియోజకవర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, పత్రికా విలేకరులకు తెలియపరిచినప్పటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. తనపై నమ్మకంతో పిలవగానే అందరూ వచ్చారని, మీ ప్రేమ, ఆదరణ, అభిమానాలు వెలకట్టలేనివని అన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరం కలిసి చీరాల నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఎగుర వేసి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని అన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

అంగన్‌వాడీల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి- మద్దిపాడు

అంగన్‌వాడీల పోరాటం నేటి సమాజంలో మహిళా శక్తిని చాటి చెప్పిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె. మాబు తెలిపారు. మద్దిపాడులో అంగన్‌వాడీలు విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమాన్ని రాష్ట్రంలోని ప్రజలందరూ గమనించారన్నారు. అంగన్‌వాడీల పోరాటాల దెబ్బకి రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఉద్యోగం పోతుందని భయపడి వెనుకడుగు వేశారన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి అండగా నిలిచింది ఎర్రజెండానని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జయంత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎదిరించి అంగన్‌వాడీలు తమ హక్కులను సాధించుకున్నారన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం మాట్లాడుతూ ఈ విజయం ప్రతి మహిళకు ఆదర్శమన్నారు. ఐక్యంగా ఉంటే మన సమస్యలను పరిష్కరించుకోవచ్చని అందుకు మన పోరాటమే చెప్పుకోవచ్చు తెలిపారు. సిఐటియు జిల్లా నాయకుడు పూసపాటి వెంకట్రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కూడా తమ డిమాండ్లను పరిష్కరించాలని రోడ్డు ఎక్కారని వారికి అండగా నిలిచింది సిఐటియు, ప్రజా సంఘాల నాయకులే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, ఉబ్బ ఆదిలక్ష్మి, ఉబ్బ వెంకటేశ్వర్లు, వెంకటరామిరెడ్డి, కనపర్తి సుబ్బారావు, కాసిం, కాకుమాను సుబ్బారావు, మద్దిపాడు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ధనలక్ష్మి, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగనవాడీల విజయోత్సవ సభ నిర్వహించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం. రఫీ మాట్లాడుతూ 42 రోజుల పాటు సుదీర్ఘ సమ్మె చేసి అనేక పోరాటాలు నిర్వహించి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి విజయం సాధించిన ఘన చరిత్ర అంగనవాడీల పోరాటానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మల్లేశ్వరి, అరుణకుమారి, రాధా కుమారి, సుబ్బులు, సుభాషిని, రామక్క పాల్గొన్నారు.



మార్కాపురంలో మాట్లాడుతున్న రూబెన్

పొదిలి : పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. ఐసిడిఎస్‌కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల పోరాట విజయోత్సవ సభ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాష్ట్రంలో సుదీర్ఘకాలం 42 రోజులపాటు సమ్మె చేసి అనేక పోరాటాలు నిర్వహించి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి నటువంటి ఘన చరిత్ర అంగనవాడీలకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, ఎల్లమ్మ, వర్కర్స్ నిర్మల ప్రజావతి పద్మ రాణి లక్ష్మీదేవి , అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొండపి : సమస్యలను పోరాటాలతోనే పరిష్కరించుకోవచ్చునని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు తెలిపారు. అంగన్‌వాడీలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 42 రోజుల పాటు సమ్మె నిర్వహించి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచిన ఘన చరిత్ర అంగన్‌వాడీలకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కెజి.మస్తాన్, సిఐటియు నాయకులు జి.వందనం, వై.రూబెన్, పాల్గొన్నారు.



దర్శిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

గిద్దలూరు రూరల్ : అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ఆమోదించడంలో అంగన్వాడీలు సమ్మె విరమించారు. విధులో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద నుంచి ఐసిడిఎస్ కార్యాలయం వరకూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



కొండపిలో మాట్లాడుతున్న గంటెనపల్లి శ్రీనివాసులు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. ఆవులయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీలు 42 రోజులపాటు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకూ పోరాటాలు నిర్వహించి విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు స్వర్ణ మున్నా, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి.నర్సింహులు, వై.సింగరయ్య ,డి.తామస్ ,ఎస్‌కె.జహీరా ,డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

కనిగిరి : అంగన్‌వాడీ సమ్మె విజయవంతమైన సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటం పోరాటాలకే ఆదర్శమని తెలిపారు. పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. మాల్యాద్రి, పి.మహేష్, ఐద్వా నాయకులు ఎస్‌కె.బషీరా, డివైఎఫ్‌ఐ నాయకుడు నరేంద్ర, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, రాజేశ్వరి, సీత, మనో రంజిత, రామ సుబ్బులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : పోరాడితే విజయంసాధించగలదని జనవిజ్ఞాన వేదిక నాయకుడు ఒంటిపెంట మాలకొండారెడ్డి తెలిపారు. వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.రాధమ్మ, ముక్కు మహాలక్ష్మి, సోమా వెంకటలక్ష్మి, రెడ్డెం తిరుపతమ్మ, ఎం.పార్వతి, సుధారాణి, దమ్ము పద్మావతి, సిహెచ్. రఫియా, పెద్దక్క, శారద, విజయలక్ష్మి, సరస్వతి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : అంగన్‌వాడీల ఆందోళనకు ఎట్టకేలకూ ప్రభుత్వం దిగివచ్చిందని, ఇదే ఐక్యత అంగన్‌వాడీలు భవిష్యత్‌లోనూ కొనసాగించాలని సిఐటియు నేత పి.రూబెన్ కోరారు. అంగన్‌వాడీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడం కావడంతో స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రూబెన్ మాట్లాడుతూ సిఐటియు, ఎఐటియుసి నాయకులతో పాటు సంఘీభావం తెలిపిన ఉద్యోగ, ఉపాధ్యాయ, రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలను అభినందించారు. ఈ సభలో ఎఐటియుసి జిల్లా నాయకులు అందె నాసరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, డివైఎఫ్ఐ నాయకులు గుంటూరు కొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు రమాదేవి, లక్ష్మీదేవి, ప్రభావతి, సరళ, లలిత, నాసరమ్మ, ఆశాభి, చైతన్య, వెంకటరత్నం, రేణుక, పార్వతి, అన్నమ్మ, రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : అంగన్‌వాడీ పోరాటానికి ప్రభుత్వం ఎట్టకేలకు తలొగ్గి, సమస్యల పరిష్కారానికి అంగీకరించడంతో జయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు గంటెనపల్లి శ్రీనివాసులు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య మాట్లాడారు. అంగన్‌వాడీల ఐక్యత, మొక్కవోని దీక్ష తోనే ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో




పొదిలిలో మాట్లాడుతున్న ఎం. రమేష్

సిఐటియు నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్,యుటిఎఫ్, ఎఐటియు నాయకులు నారాయణ రావు, ప్రభాకర్, కొల్లాబత్తిన శ్రీనివాస్, అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు క్రాంతి, శేషమ్మ, కమరున్నీసా, జ్యోతి, హేమలత, సుభాషిణి, విజయ, ఆషా, ప్రసన్న, కష్ణవేణి పాల్గొన్నారు.

దర్శి : అంగన్‌వాడీలు సంఘటితంగా పోరాటం చేసి విజయం సాధించినట్లు సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించారు. అనంతరం గడియారస్తంభం వరకూ ర్యాలీ నిర్వహించారు. సభలో రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసినా అంగన్‌వాడీలు 42 రోజుల పాటు సమ్మె కొనసాగించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ, సిఐటియు నాయకులు బోడపాటి హనుమంతరావు, ఆంజనేయులు, సందు వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకుడు బాబు, దళిత సంఘ నాయకుడు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



గిద్దలూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు



మద్దిపాడులో మాట్లాడుతున్న నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చిన్నవెంకటరెడ్డి

మంత్రిని కలిసిన వెంకటరెడ్డి

ప్రజాశక్తి-చీమకుర్తి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి , వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగునాగార్జునను నిప్పట్లపాడు ఎంపిటిసి చిన్నపురెడ్డివెంకటరెడ్డి మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ర్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు జి. ఓబులరెడ్డి, పాలడుగు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కోటేశ్వరరావు

జాతీయస్థాయి పోటీలకు దొనకొండ విద్యార్థి ఎంపిక

దొనకొండ : స్థానిక జడ్‌పి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి. కోటేశ్వరరావు జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిజికట్ డైరెక్టర్ నరసింహారావు తెలిపారు. ఆంధ్రప్ర దేశ్ నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న ఒంగోలు ఎబిఎం కాలేజీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో కోటేశ్వరరావు ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఆయన ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 25న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నిర్వహిస్తున్న జాతీయస్థాయి పోటీల్లో కోటేశ్వరరావు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కోటేశ్వరరావుకు ఎంఇఒలు సాంబ శివరావు, అమీర్, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రామాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పశువుల బీడును కాపాడాలి

సిఎస్.పురం : సిఎస్‌పురం రెవెన్యూ పరిధిలోని పశు వుల మేత పోరంబోకు భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిఎస్.పురం గ్రామ సర్పంచి శ్రీరామ్ పద్మావతి కోరారు. సిఎస్‌పురం రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్లు 147/1లో ఎ.5.13సెంట్లు, 147/2లో ఎ.1.57సెంట్లు, 147/4లో ఎ.24.0సెంట్లు, 162/1లో ఎ.47.00సెంట్లు దర్శి తిమ్మక్కపల్లి గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 123లో ఎ.83.00సెంట్లపై హైకోర్టులో స్టే ఉన్నట్లు తెలిపారు. అయినప్పటికీ కొందరు ఆ భూములను ఆక్రమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయంపై తహశీల్దారుకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పశువుల బీడు భూమిని కాపాడాలని ఆమె కోరారు.

కొండయ్యదాస్‌కు నివాళి

హనుమంతుని పాడు : మండల పరిధిలోని కోట తిప్పల గ్రామానికి చెందిన శుద్ధి కట్టు కొండయ్య దాస్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన భౌతికాయాన్ని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ మంగళవారం సందర్శించిన పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బడుగు వెంకటేశ్వర్లు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

పెద్దదోర్నాల ::దోర్నాల పంచాయతీ పరిధిలోని కడపరాజు పల్లి, పసుకుమడుగు గూడెం గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు వైసిపిలో చేరారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఎంపిపి గుమ్మా యల్లేష్ యాదవ్, నాయకులు గుండారెడ్డి రమణారెడ్డి, గుండారెడ్డి కాశీరామ్‌రెడ్డి, రసూల్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలి కోట్లు పంపిణీ

పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండలం నల్లగుంట్ల గ్రామంలోని బోటి గూడెంలోని చెంచు గిరిజనుల పిల్లలకు మంగళవారం చలి కోట్లు పంపిణీ చేశారు. దోర్నాల పాస్టర్స్ యూనియన్ అధ్యక్షుడు చాట్ల గంగయ్య చేతుల మీదుగా చలికోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల సర్పంచి మొద్దు నాగలక్ష్మి, ఫీల్డ్ వర్కర్ యలకపాటి ప్రేమన్న, జిపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు నీలా కుమారి, సువార్తికులు చాట్ల ఏలియా మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ చాట్ల మనెమ్మ, కార్యదర్శి చాట్ల రాజు, కోశాధికారి చాట్ల ఎస్తేరు రాణి పాల్గొన్నారు.

5న స్కిల్ హబ్ సెంటర్ ప్రారంభం

కొండపి : కొండపిలోని ప్రభుత్వ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్‌ను వచ్చేనెల 5న ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వర్లు, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఎం.గోపికృష్ణ తెలిపారు. నిరుద్యోగ యువతకు ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షన ఇచ్చి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిల్క్‌హబ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్స్‌ను స్కిల్ హబ్ సెంటర్‌లో ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. 10వ తరగతి ఇంటర్, డిప్లొమా , డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8897964505, 9666203005 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

వెంకటరావుకు ఎమ్మెల్యే పరామర్శ

కొండపి : కొండపి పంచాయతీ పరిధిలోని కట్టావారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఆరికట్ల వెంకటరావు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అందులో భాగంగా ఎమ్మెల్యే స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య వెంకటరావును మంగళవారం పరామర్శించారు. వెంకటరావు ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమంద నాయుడు, నాయకులు వసంతరావు, రావిపాటి సీతమ్మ, నారాయణస్వామి, నరసారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని కొంగలవీడు గ్రామంలో రైతులు సాగు చేసిన శన పంటను ఎఒ విజయభాస్కర్ రెడ్డి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ శనగ పంటలో తుప్పు తెగులు అక్కడక్కడ కనిపిస్తున్నట్లు తెలిపారు. దాని నివారణకు ఎకరాకు 400 మి.లీ హెగ్జాకోనాజోల్ పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణి పాల్గొన్నారు.

పశువులకు బీమా చేయించాలి

గిద్దలూరు రూరల్ : పాడి గేదెలు, ఆవులు, ఎద్దులు, దున్నలు, గొర్రెలు మేకలు, పందుల పెంపకం దారులు తమ పశువులకు వైయస్సార్ బీమా పథకం ఇన్సూరెన్స్ నమోదు చేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టరు యోగేంద్ర ప్రసాద్ తెలిపారు. పాడి గేదెలు ఆవులు, ఎద్దులు దున్నలకు మూడు సంవత్సరాలకు రూ.15 వేల రూపాయలు, గొర్రెలు మేకలు, పందులకు మూడు సంవత్సరాలు రూ.6 వేల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. పశుపోషకులు తమ సమీపంలోని పశు వైద్య కేంద్రాల్లోని పశు వైద్యులను సంప్రదించి వైఎస్ఆర్ బీమా పథకంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

'ఆరోగ్యశ్రీ' పేదలకు వరం : గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

ఆరోగ్యశ్రీ పేదలకు వరం లాంటిదని మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి -7 సచివాలయం వద్ద లబ్ధిదారులకు మంగళవారం ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అమలు విషయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరో ముందు అడుగు వేసి వైద్య సేవలో ఖర్చులు నిమిత్తం రూ. 5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి మురళి,సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మండల పరిధిలోని చిన్న దోర్నాల సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 311 మంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సుజాత, సిహెచ్‌ఒ మంత్ర నాయక్, ఎంపిహెచ్ఎ భరత భూషణ్, సత్యనారాయణరెడ్డి, టిబీ మండల కోఆర్డినేటర్ వెంకటరమణ, సచివాలయం ఎఎన్ఎం పద్మావతి, సుబ్బాయమ్మ, రాణి, నిర్మల, రాజేష్, ఎస్తేర్ రాణి, రాజకుమారి, ఆశా వర్కర్స్ పార్వతి, ప్రియాంక, వైద్య సిబ్బంది సూర్యకుమారి, మందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరిలో ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్న గఫార్



మద్దిపాడులో మందులు అందజేస్తున్న నాయకులు, డాక్టర్లు

మద్దిపాడు : జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని అన్నంగి గ్రామ సర్పంచి పల్లపాటి లోకేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని అన్నంగి గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష పేస్ -2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి లోకేశ్వరి మాట్లాడుతూ పేద ప్రజల ప్రతి అవసరాన్ని తీరుస్తున్న ప్రజానాయకుడు సిఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఆనందమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎంపిటిసి రాయపాటి సుజాత, వైసిపి నాయకులు పల్లపాటి అన్వేష్ , తేళ్ళ పుల్లారావు, డాక్టర్ జగదీష్ బాబు, స్పెషలిస్ట్ వైద్యుడు డాక్టర్ బి. రామాంజనేయులు, సాధారణ వైద్య నిపుణులు, సుస్మిత, పంచాయతీ సెక్రటరీ కె.అనూష ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సిహెచ్‌ఒ పి.లలితమ్మ , పిహెచ్ఎన్ టి.పద్మావతి, సూపర్‌వైజర్లు బాలకోటయ్య, కే.సీతమ్మ ఏ. నాగ రాజి, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'దద్దాల' పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-వెలిగండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల వెంకటనారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి తెలిపారు. వైసిపి నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దద్దాల పరిచయ కార్యక్రమానికి నియోజక పరిధిలోని వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రద చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ దళిత నాయకులు కటికల వెంకటరత్నం, బీసీసెల్ మండల అధ్యక్షుడు రమణయ్య, ఎంపిటిసి నాగేశ్వరరావు, వైసిపి నాయకుడు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి జనార్ధన్‌రెడ్డి, సర్పంచి చిలకల నారాయణరెడ్డి, పి.ఎల్.వరం వైస్ సర్పంచి గురుబ్రహ్మం, వైసిపి నాయకులు సిద్దు, ఆదిరెడ్డి, సింగిల్ మాజీ విండో అధ్యక్షుడు పొల్లా సుబ్రహ్మణ్యం, ఆవుల శ్రీనివాసులు, దద్దాల రాములు, కెటిఎల్.నాయుడు, బాలయ్య, ఎస్‌సి నాయకులు మధు, వేల్పుల తిరుపతయ్య, పాణ్యం మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ

టిడిపితోనే బీసీలకు రక్షణ : బాలాజీ

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని దేవరాజుగట్టు గ్రామంలో గుమ్మా గంగరాజు అధ్యక్షతన జయహో బీసీ గర్జన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడారు. బీసీలను ఆదరించింది టిడిపినేనని తెలిపారు. బీసీలకు టిడిపి ప్రభుత్వంలోనే న్యాయం జరిగినట్లు తెలిపారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, బీసీ సంఘ నాయకులు కన్నెబోయిన సుబ్బయ్య, నక్కా శ్రీను, తోకల యల్లయ్య, గుమ్మా బుజ్జి, పెద్దారవీడు మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -కనిగిరి

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు, స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, గుడిపాడు సర్పంచి నాగేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు మూలే మాలకొండ రెడ్డి, మోహన్ రెడ్డి, వీరరెడ్డి బ్రహ్మారెడ్డి, కస్తూరెడ్డి పాల్గొన్నారు.



కనిగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దారవీడులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రతాప్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసాచార్యులు, హర్షీ జయరాజ్, రాజేష్, యల్లారావు, కష్ణరెడ్డి, నరసింహరాజు, రమణా రెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండల పరిధిలోని ఓబులక్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.ప్రభాకర్, నారు వెంకటేశ్వర్లు, సిహెచ్. నాగార్జున, విసి.వెంకటేశ్వర్లు, డి.యలమందరెడ్డి, ఐఎస్‌కె.భారతి, ప్రేమకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
బుధవారం 24 జనవరి 2024

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-బాపట్ల

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టిడిపి బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిస్టియన్ భవన్‌లో..

విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో బాపట్ల క్రిస్టియన్ భవన్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేద, వృద్ధ మహిళలకు ప్రసాదరావు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాధే గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చీరాల: పార్టీ కార్యక్రమాలలోనూ సామాజిక సేవలలోనూ విశేషంగా కృషి చేస్తున్న టిడిపి నాయకులు సజ్జా వెంకటేశ్వర్లు అభినందనీయులని మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సజ్జా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళా మండలి వృద్ధాశ్రమంలో మాజీమంత్రి లక్ష్మీ పద్మావతితో కేక్ కటింగ్ నిర్వహించారు. ఆమె చేతుల మీదగా వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు ప్రాప్తిస్తాయని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు.



చీరాలలో చీరలు పంపిణీ చేస్తున్న సజ్జా వెంకటేశ్వర్లు



బాపట్లలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు నరేంద్రవర్మ

కర్లపాలెం: జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు అన్నారు. మంగళవారం కర్లపాలెం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్ అని, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం కేకును కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టాయని అన్నారు. యువగళంతో ముఖ్యమంత్రి జగన్ పాలనలో జరుగుతున్న అరాచకాలను చూపి, రాష్ట్ర ప్రజలను చైతన్యం చేశారని చెప్పారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా లోకేష్ దండయాత్ర చేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి చరిత్ర సృష్టించనుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివ ప్రసాద్, పంతాని మురళి, సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, కొలసాని రాము, రవి, జీవీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'జయహో బీసీ'ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-వేమూరు

ఈ నెల 27,28 తేదీలలో జరుగనున్న జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సూచించారు. వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఆనందబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో జగన్మోహన్‌రెడ్డి బీసీలను అణగదొక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలు రాజకీయంగా ఎదిగితే మనుగడ ఉండదనే ఉద్దేశంతో అగ్రకుల పెత్తందారులు ఆలోచిస్తున్నారని, దీని నుంచి బీసీలను చైతన్యవంతం చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా, వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన ప్రసాద్, వేమూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-బాపట్ల

ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని సురక్షిత ప్రయాణం ద్వారా క్షేమంగా గమ్యం చేరాలని బాపట్ల మోటారు వాహన తనిఖీ అధికారి డిబివి రంగారావు అన్నారు. మంగళవారం 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణాలు కొనసాగించాలని అన్నారు. పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు. అతివేగంగా ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకొనే దుస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. కోట్లు వెచ్చించినా పోయిన ప్రాణం తిరిగి రాదన్నారు. రహదారిపై ప్రయాణించే సమయంలో క్షణం క్షణం అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం వారి విధుల్లో ఒక భాగంగా చేపట్టాలన్నారు. ప్రధానంగా మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదం బారిన పడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి వారికి కఠిన శిక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు. ఆటోల్లో సైతం పరిమితికి మించి ప్రజలు ప్రయాణించి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. ప్రధానంగా యువకులు పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటారు తనిఖీ అధికారి బి కిషోర్‌బాబు, రహదారి భద్రత వైద్యులు నరేంద్ర, వార్డు వాలంటీర్లు, సచివాలయ, మోటార్ వాహన తనిఖీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోటారు వాహన తనిఖీ అధికారి రంగారావు

టిడిపిలో చేరికకు రంగం సిద్ధం

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు మండలంలో వైసిపికి చెందిన ఏడుగురు సర్పంచులు, 10 మంది ఎంపిటిసి సభ్యులు పార్టీని వీడి టిడిపిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు పుట్టావారిపాలెం గ్రామ సర్పంచి సన్నెబోయిన గురుయాదవ్, వైసిపి మాజీ మండల కన్వీనర్ అట్లా పెద వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పటికే మాజీ ఎంపిపి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అయిన అట్లా చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి తమ సంఘీభావం తెలియజేసినట్లు వారు తెలిపారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన పానెం హనిమిరెడ్డి బాధ్యతలు స్వీకరించే సమయంలో అట్లా చిన్న వెంకటరెడ్డి వర్గానికి సరైన గుర్తింపు ఇవ్వకపోగా, ప్రత్యర్థి వర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో మనస్తాపం చెందినట్లు వారు తెలిపారు. అట్లా చిన్న వెంకటరెడ్డి 20 రోజుల క్రితం నరసరావుపేటలోని తన నివాసంలో తన అనుచరులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగా కూడా వైసిపి ఇన్‌ఛార్జికి అల్టిమేటం ఇచ్చారు. ఇక వైసిపిలో తమ వర్గానికి సరైన గుర్తింపు ఉండదన్న నిర్ణయానికి వచ్చి అట్లా చిన్న వెంకటరెడ్డి తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు వారు తెలిపారు. మండలంలో గత స్థానిక సంస్థల ఎన్నికలలో 17 ఎంపిటిసీలు వైసిపికి ఏకగ్రీవమయ్యాయి. 20 గ్రామ పంచాయతీలలో 90 శాతం వైసిపి సానుభూతిపరులు ఎన్నికయ్యారు. ఈ క్రమంలో అట్లా చిన్న వెంకటరెడ్డి ఎంపిపిగా ఎన్నికై ఇటీవల వరకు పనిచేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో చిన్న వెంకటరెడ్డి ఎంపిపిగా రాజీనామా చేశారు. అయినా తన అనుచరుడుగా ఉన్న పాతమాగులూరు ఎంపిటిసి ఎనుబర్ల ఎలమందను ఎంపిపిగా చేయడంలో చిన్న వెంకటరెడ్డి సఫలీకృతుడయ్యాడు.

పల్లెకోనలో వైసిపి సోషల్ మీడియా సమావేశం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన గ్రామంలో మంగళవారం వైసిపి వేమూరు నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి సుమారు 500 మందికి పైగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ముందుకు సాగాలంటే మరోమారు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆదరించాలని కోరారు. బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్లెకోన గ్రామ పార్టీ అధ్యక్షులు న్యాయవాది సేరు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బుల్లెద్దు రాజమ్మ ప్రదీప్, ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి ఉదయ భాస్కరి, మండల వైసిపి కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు విచ్చేశాస్త్రి పిఎసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన కొల్లూరు సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్ బీమాను బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.పది వేలను గ్రామ సర్పంచ్ దేవరకొండ అంకమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరస్వామి రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-చీరాల

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సూర్యలంకలో పరీక్ష పే చర్చ చిత్రలేఖన పోటీని నిర్వహించింది. ఇందులో భాగంగా చుట్టుపక్కల పాఠశాలల నుంచి వందమంది విద్యార్థులను ఆహ్వానించారు. విద్యార్థుల పనితీరును అంచనా వేయడానికి ఇద్దరు ఎక్స్‌పర్ట్ డ్రాయింగ్ టీచర్లను జిల్లా విద్యాశాఖ అధికారి రామరావు సహాయంతో ఆహ్వానించారు. ఎ ఉమామహేశ్వర రావు, జి వెంకటేశ్వర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఇతర పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులందరూ హోస్ట్ స్కూల్ అందించిన సౌకర్యాల పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సూర్యలంక ప్రిన్సిపాల్ వి మృదుల విద్యార్థులను అభినందించారు. ఆర్గనైజింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బాలికా రక్షణపై వ్యాసరచన పోటీ

ప్రజాశక్తి-బాపట్ల

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ప్రభుత్వ పాఠశాల బాలికలకు వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను బాపట్ల ఎస్ఎంజి హైస్కూల్లో నిర్వహించినట్లు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రధానంగా ఈ పోటీలు బాలికలను కాపాడుదాం, చిన్నారులను రక్షిద్దాం అనే అంశంపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం బహుమతులు అందజేస్తారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు.

ఐలవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం సచివాలయం-2 పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు ప్రారంభించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిపి డివి లలితకుమారి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా రోగులకు వైద్యం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. రోగులను పరీక్షించి వారికి ఉచితంగా టెస్టులు చేయడమే కాక మందులు అందజేసి భరోసా కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జడ్పిటిసి టి ఉదయభాస్కరి, ఎంపిడివో గుమ్మా చంద్రశేఖర్, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, నాయకులు మాచర్ల హేమసుందరరావు, బాలాజీ, మల్లేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ఏడో విడత పోరుబాట

ప్రజాశక్తి-భట్టిప్రోలు

అద్దేపల్లి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏడో విడత పోరాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనుకుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అద్దేపల్లి దళితవాడలో గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో ఆనాటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు అంబేద్కర్ భవనం నిర్మాణానికి గాను సుమారు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారని, ఎన్నికల సమయం దగ్గర పడటంతో పనులు జరగలేదని అన్నారు. ఆ నిధులతో అంబేద్కర్ భవనం నిర్మించాల్సి ఉన్న ప్రస్తుత మంత్రి నాగార్జున దానిని విస్మరించారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో నాగార్జున గెలుపొందిన నాటి నుంచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి తన సొంత ప్రయోజనాల కోసం పాకులాడారని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో మంజూరైన నిధులతో అంబేద్కర్ భవనం నిర్మాణం జరగలేదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే ఈ పోరుబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను

సమర్థవంతంగా వినియోగించుకోవాలి

ఎన్నికల కమిషన్ డైరెక్టర్లు సతీష్ పతారియా, పంకజ్



ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమావేశమైన కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని భారత ఎన్నికల కమిషన్ డైరెక్టర్లు సతీష్ పతారియా, పంకజ్ తెలిపారు. వివిధ రాష్ట్రాలలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నోడల్ అధికారులకు భారత ఎన్నికల కమిషన్ కర్ణాటక నుంచి వీక్షణ సమావేశం ద్వారా ప్రత్యేక శిక్షణ నిర్వహించడం జరిగింది. సాధారణ ఎన్నికలు ప్రేరేపిత రహితంగా ఉండాలని సతీష్ పతారియా చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ పి.మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఈఆర్ఓ లు, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలు నిర్వహణకు సంసిద్ధం కావాలి

ఓటర్లను ప్రలోభపెట్టే పరిస్థితులకు భిన్నంగా రానున్న సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ పి.మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఈఆర్‌ఓలు, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో జిల్లాలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై జిల్లా ఎస్పీ శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, ఏ.ఆర్ డిఎస్పీ ఎమ్.డి.హెచ్.ప్రేమ్ కుమార్, ట్రైనీ డిఎస్పీ విద్యాశ్రీ, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ మాలకొండయ్య, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



బాలినేనికి భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న వైసిపి శ్రేణులు

'బాలినేని'కి ఘన స్వాగతం

ఒంగోలులో వైసిపి భారీ ర్యాలీ


ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు నగరంలో పేదలకు ఇళ్లస్థలాలకు నిధులు కేటాయించిన తర్వాత మొదటిసారిగా ఒంగోలుకు వచ్చేసిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి పార్టీశ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ముందుగా మద్దిపాడు మండలం, గ్రోత్ సెంటర్ వద్ద మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఒంగోలు నగరం, కర్నూలు రోడ్డులోని ప్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆయనకు కార్పొరేటర్లు, పట్టణ నేతలు, పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పలుచోట్ల క్రేన్ల సాయంతో గజమాలలు వేశారు. నగరంలో మోటారుసైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. కర్నూలురోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండు, అద్దంకి బస్టాండు, గాంధీరోడ్డు మీదుగా చర్చిసెంటర్ వరకూ ర్యాలీ సాగింది. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, డిప్యూటీ మేయర్లు వేమూరి బుజ్జి, మాధవరావు, ఒంగోలు ఎంపీపీ మల్లిఖార్జునరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి బత్తుల కాశయ్య యాదవ్, పట్టణ నాయకులు కఠారి శంకర్, అయినాబత్తిన ఘనశ్యాం, గొర్రెపాటి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, వైసిపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

25 నుంచి బూచేపల్లి పర్యటన

ప్రజాశక్తి-దర్శి

వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఈ నెల 25వ తేదీ నుంచి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మొదట దర్శి మండలంలోని రాజంపల్లి ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాజంపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తారు. అనంతరం పులిపాడు వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తారు. మధ్యాహ్నం పులిపాడులో కార్యకర్తలకు, అభిమానులకు భోజనవసతి ఏర్పాటు చేసినట్లు బూచేపల్లి ప్రతినిధి నరేంద్ర తెలిపారు.



రైతులతో ఛైర్మన్ యశ్వంత్

నాణ్యమైన దిగుబడి సాధించాలి: ఛైర్మన్

ప్రజాశక్తి-పొదిలి

ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి మంచి మేలైన నాణ్యతతో కూడిన పొగాకు దిగుబడి చేయాలని భారత పొగాకు బోర్డు ఛైర్మన్ సిహెచ్.యశ్వంత్ అన్నారు. మంగళవారం పొదిలి వేలం కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో సమావేశం నిర్వహించారు. గత నెలలో కురిసిన తుపాన్ కారణంగా నష్టపోయిన పొగాకు రైతులకు బోర్డు ప్రకటించిన పది వేల రూపాయల వడ్డీ రహిత రుణ కార్యక్రమంలో భాగంగా అప్లై చేసుకున్న రైతులకు వారి ఖాతాలలో పది వేల నగదును యశ్వంత్ సమక్షంలోనే జమ చేశారు. కార్యక్రమంలో గుంటూరు ప్రధాన కార్యాలయం రైతు సంక్షేమ నిధి మేనేజర్ బి.మారన్న పాల్గొన్నారు.

'కులగణన' నుంచి మినహాయింపు ఇవ్వాలి

డిఎంహెచ్ఒకు యుఎంహెచ్ఇయు వినతి



అర్జీ ఇస్తున్న యుఎంహెచ్ఇయు నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కుల గణన విధుల నుండి గ్రామ/ వార్డు హెల్త్ సెక్రటరీలకు మినహాయింపు ఇవ్వాలని యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు కోరారు. స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం పరిపాలనాధికారి జి.గీతాంజలికి యూనియన్ రాష్ట్ర నాయకులు తాళ్ళూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, జె.శ్రీధర్‌బాబు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వేలో పాల్గొనాలని విలేజ్ హెల్త్ సెక్రటరీలను/ వార్డు హెల్త్ సెక్రటరీలను సంబంధిత అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. అనేక రకాల యాప్స్, డేటా ఎంట్రీ చేయడానికి హెల్త్ సెక్రటరీలు చాలా ఒత్తిడితో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఇప్పుడు కుల గణన సర్వేలో పాల్గొనాలని ఇచ్చిన ఆదేశాలతో పని ఒత్తిడి మరింత పెరిగి "మానసికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. హెల్త్ సెక్రటరీలకు కుల గణన నుండి మినహాయింపునిస్తూ తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

స్వశక్తి సంఘాలకు

'ఆసరా'తో ఆర్థిక తోడ్పాటు

మంత్రి ఆదిమూలపు సురేష్



ఆసరా చెక్కు అందజేస్తున్న కలెక్టర్, మంత్రి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్ఆర్ అసరా నాలుగో విడత నిధులను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో ప్రకాశం భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వై.ఎం.ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు వీరు బ్యాంకు చెక్కును అందించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం వరుసగా నాలుగో ఏడాది ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఆర్థిక చేయూతను అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఈ పథకంలో నాలుగు విడతలలో రాష్ట్ర స్థాయిలో రూ.25,571 కోట్ల ఆర్థిక సహాయాన్ని స్వయం సహాయక పొదుపు సంఘాలలోని అక్కచెల్లెమ్మలకు అందించినట్లు మంత్రి తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడతలో భాగంగా జిల్లాలో 36,769 స్వయం సహాయక సంఘాలలోని 3,59,566 మంది మహిళలకు రూ.280.10 కోట్లను వారి ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట్ల రవిబాబు, డిఆర్‌డిఏ పీడీ టి. వసుంధర, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



తెలుగుదేశంలోకి ఆహ్వానిస్తున్న ఉగ్ర

టీడీపీలోకి 20 కుటుంబాలు..

ప్రజాశక్తి-కనిగిరి

పిసి.పల్లి మండలం తలకొండపాడుకు చెందిన 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పార్టీ కండువా వేసి.. వీరిని ఆహ్వానించారు. వీరంతా తలకొండపాడుకు చెందిన దళిత యువత. టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పోలినేని మాలకొండయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.